# బీఆర్‌ఎస్‌ను ఆదరించండి

- వేములవాడలో చల్మెడ సతీమణి సునీల, చందుర్తిలో కూతురు నిహారిక ప్రచారం
- మద్దతు తెలిపిన మహిళాలోకం



వేములవాడ: 4వ వార్డులో ఓట్లు అడుగుతున్న చల్మెడ సతీమణి సునీల, చైర్ పర్సన్ మాధవి, కౌన్సిలర్లు



చందుర్తి: మహిళలతో కలిసి ప్రచారం చేస్తున్న చల్మెడ కూతురు నిహారిక

వేములవాడ, నవంబర్ 3: కారు గుర్తుకే ఓటేసి బీఆర్‌ఎస్ పార్టీని మరోసారి ఆదరించాలని, కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రి చేయాలని వేములవాడ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు సతీమణి సునీల కోరారు. శుక్రవారం ఆమె వేములవాడ పట్టణంలోని నాలుగో వార్డులో చైర్‌పర్సన్ మాధవి, కౌన్సిలర్ మారం కుమార్‌తో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. తొమ్మిదిన్నర ఏండ్లల్లో జరిగిన అభివృద్ధిని చూసి, కారు గుర్తుకే ఓటేయాలన్నారు. వేములవాడ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహారావుకు భారీ మెజార్టీ అందించాలని కోరారు. ప్రచారంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి, కౌన్సిలర్లు మారం కుమార్, జడల లక్ష్మి, నీలం కళ్యాణి, కుమ్మరి శిరీష, కందుల శ్రీలత, గూడూరి లక్ష్మి, మాజీ కౌన్సిలర్ నరాల సౌజన్య ఉన్నారు.

### ప్రచారంలో కదం తొక్కిన మహిళలు

చందుర్తి,నవంబర్ 3: వేములవాడ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చెల్మెడ లక్ష్మీనరసింహారావుకు మద్దతుగా మహిళాలోకం తరలివచ్చింది. శుక్రవారం చల్మెడ లక్ష్మీనరసింహారావు కూతురు నిహారికతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మండల కేంద్రంతో పాటు మర్రిగడ్డలో గడప గడపకూ వెళ్లి చల్మెడకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఇక్కడ ఎంపీపీ బైరగోని లావణ్య, గ్రామాధ్యక్షుడు పత్తిపాక వెంకటేశం, ఎంపీటీసీ దారం కావ్యశ్రీ, మహిళావిభాగం నాయకులు పత్తిపాక కవిత, మార్త అనూష, పోతరాజు లత, లింగాల శిరీష, మర్రి గీత, లక్కర్సు పద్మ, రాగుల సౌమ్య పాల్గొన్నారు

### ముదిరాజ్‌ల ఏకగ్రీవ తీర్మానం

కథలాపూర్, నవంబర్ 3: పోతారం గ్రామంలో ముదిరాజ్ సంఘ సభ్యులు శుక్రవారం బీఆర్‌ఎస్‌కు మద్దతుగా ఏకగ్రీవ తీర్మానం చేశారు. కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావును భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని సంఘ సభ్యులు పేర్కొన్నారు. జడ్పీటీసీ నాగం భూమయ్య, సర్పంచ్ ధర్మపురి జలేందర్, ఉపసర్పంచ్ పాలెపు లత, గణేశ్, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు గడీల గంగాప్రసాద్, నాయకులు గుండారపు గంగాధర్, అన్నారపు నర్సయ్య, కల్లూరి రమేశ్, పాలెపు నర్సయ్య, యాటకర్ల అశోక్, సత్తయ్య, వెంకటేశ్, నరేశ్, ముదిరాజ్ సంఘం సభ్యులు ఉన్నారు.

### జోరుగా బీఆర్‌ఎస్ ఇంటింటా ప్రచారం

భూషణరావుపేట, సిరికొండ, దుంపేట, గంభీర్‌పూర్, పోతారం గ్రామాల్లో వేములవాడ నియోజకవర్గ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావుకు మద్దతుగా మహిళలు, యువకులు, బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటు వేసి చల్మెడను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఇక్కడ మాజీ ఎంపీపీ లోక భువనేశ్వరి, శశిధర్‌రెడ్డి, నాయకులు కొండ ఆంజనేయులు, బద్దం మహేందర్‌రెడ్డి, రామకృష్ణ పాల్గొన్నారు.

### చల్మెడను గెలిపించండి

మేడిపల్లి, నవంబర్ 3: కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్‌ఎస్ వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావును భారీ మెజార్టీతో గెలిపించాలని జడ్పీ ఉపాధ్యక్షుడు వొద్దినేని హరిచరణ్‌రావు అన్నారు. భీమారం మండలం గోవిందారం గ్రామంలో శుక్రవారం బీఆర్‌ఎస్ వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావుకు మద్దతుగా ఇంటింటికీ తిరుగుతూ కారు గుర్తుపై ఓటు వేయాలని కోరారు. అలాగే మేడిపల్లి మండలం పోరుమల్ల గ్రామంలో ఎంపీపీ దోనకంటి ఉమాదేవి ఇంటింటికీ తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు వంగ వెంకటేశం, వైస్ చైర్మన్ దొంతి శ్రీనివాస్, ఎంపీటీసీలు నెల్లుట్ల పూర్ణిమ, ప్రభాకర్, మకిలి దాస్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఉదగిరి రమ్య, ఆదిరెడ్డి, వైస్ చైర్మన్ కొప్పెర లింగారెడ్డి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు క్యాతం సత్తిరెడ్డి, నాయకులు దోనకంటి వంశీరావు, సుధవేని గంగాధర్‌గౌడ్, నాంచారి రాజేందర్, గండ్ర సురేందర్‌రావు, తోకల ప్రభాకర్, గంగాధర్, బాలసాని రవిగౌడ్, దేశవేని కృష్ణ, అజిత్‌రావు, మల్లయ్య, దిలీప్‌రావు, నరేశ్, రాజు, తిరుమల్, గోంటి భగవంతం, లక్ష్మణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.





కథలాపూర్: పోతారంలో బీఆర్‌ఎస్‌కు మద్దతు తెలుపుతున్న ముదిరాజ్ సంఘం సభ్యులు మేడిపల్లి: గోవిందారంలో ప్రచారం చేస్తున్న జడ్పీ ఉపాధ్యక్షుడు హరిచరణ్‌రావు, నాయకులు

## బోయినపల్లి వాహనం తనిఖీ

బోయినపల్లి, నవంబర్ 3 : కరీంనగర్ –రాజన్న సిరిసిల్ల సరిహద్దులో కొదురుపాక వద్ద పోలీసులు చెక్‌పోస్టును ఏర్పాటు చేశారు. శుక్రవారం సిరిసిల్లకు వెళ్తున్న రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్ వాహనాన్ని పోలీసులు తనిఖీ చేయగా ఆయన సహకరించారు. అనంతరం ఆయన సిరిసిల్ల, వేములవాడకు వెళ్లారు.

## కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

కోనరావుపేట, నవంబర్ 3: ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సీఈవో కేశవులు అన్నారు. మామిడిపల్లి, మరిమడ్లలో కోనరావుపేట సింగిల్ విండో పరిధిలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వం ఏ గ్రేడ్ ధాన్యం క్వింటాలుకు రూ.2203 మద్దతు ధర ప్రకటించిందని చెప్పారు. ఇక్కడ సర్పంచ్ కొక్కుల భారత, సింగిల్ విండో వైస్ చైర్మన్ అనుపాటి భూంరెడ్డి, డైరెక్టర్ ముత్యాల కిషన్‌రెడ్డి, వార్డు సభ్యులు తక్కళ్ల ఎల్లారెడ్డి, కులేరు రవీందర్, సొసైటీ చైర్మన్లు కొడుక రమేశ్, వేణురెడ్డి, నేతలు కొక్కుల నర్సయ్య, పన్నాల లక్ష్మారెడ్డి, సాసాల రాజారాం, గుమ్మడి అమృతారావు, రైతులు పాల్గొన్నారు.

# గులాబీ గూటికి కాంగ్రెస్ నాయకులు



వేములవాడ: చల్మెడ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన కాంగ్రెస్ యువజన నాయకులు

వేములవాడ, నవంబర్ 3: వేములవాడ పట్టణానికి చెందిన కాంగ్రెస్ యువజన విభాగం సీనియర్ నాయకులు కురిక్యాల శ్రీనివాస్ యాదవ్, రైకనపేట శ్రీకాంత్ పటేల్, శ్రీనాథ్ గౌడ్ శుక్రవారం బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహారావు సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. వేములవాడ పట్టణంలోని చల్మెడ నివాసంలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో 27వ వార్డు కౌన్సిలర్ గోలి మహేశ్, మాజీ కౌన్సిలర్ గన్నమనేని రామారావు, జడ్పీ మాజీచైర్మన్ తీగల రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో పార్టీలో చేరిన వీరికి చల్మెడ కండువాలు కప్పి ఆహ్వానించారు. బీఆర్‌ఎస్ పట్టణాధ్యక్షుడు పుల్కం రాజు, నాయకులు రామతీర్థపు రాజు, గూడూరి మధు, హరీశ్, ప్రసాద్, అనిల్, మహేందర్ తదితరులు ఉన్నారు.

### బీఆర్‌ఎస్‌లోకి ధర్మారం యువకులు

కోనరావుపేట, నవంబర్ 3: ధర్మారం గ్రామానికి చెందిన 20 మంది యువకులు వేములవాడ నియోజకవర్గ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు సమక్షంలో శుక్రవారం బీఆర్‌ఎస్‌లో చేరారు. ఇక్కడ పార్టీ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య, యువజన విభాగం మండలాధ్యక్షుడు ముష్కం జీవన్‌గౌడ్, విద్యార్థి విభాగం మండలాధ్యక్షుడు చీటినేని శివ తేజరావు తదితరులు ఉన్నారు.



కోనరావుపేట: ధర్మారంయువకులతో చల్మెడ , జడ్పీ చైర్‌పర్సన్

## ఎమ్మెల్సీ కవితను కలిసిన బాపురెడ్డి



ఎమ్మెల్సీ కవితతో బాపురెడ్డి, నాయకులు

కథలాపూర్, నవంబర్ 3: ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను శుక్రవారం నిజామాబాద్‌లో మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి కలిశారు. మర్యాదపూర్వకంగా కలిసి పలు అంశాలను చర్చించినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో నాయకులు వర్ధినేని నాగేశ్వర్‌రావు, పిడుగు తిరుపతిరెడ్డి, మొలిగె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## 7 న రాజన్న ఆలయ హుండీ లెక్కింపు

వేములవాడ టౌన్, నవంబర్ 3: వేములవాడ శ్రీ పార్వతీ రాజరాజేశ్వర స్వామివారి హుండీ లెక్కింపు ఈ నెల 7 న నిర్వహించనున్నట్లు ఆలయ అధికారులు శుక్రవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ఉదయం 8 గంటలకు ఆలయ ఓపెన్‌స్లాబ్‌పై నిర్వహించే హుండీ లెక్కింపులో ఆలయ ఉద్యోగులు, సిబ్బంది విధిగా పాల్గొనాలని సూచించారు.

## కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

మేడిపల్లి, నవంబర్ 3: రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని డీపీఎం మల్లేశం అన్నారు. కాచారం గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని డీపీఎం మల్లేశం శుక్రవారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అలాగే మేడిపల్లి మండలకేంద్రంతోపాటు దమ్మన్నపేట, కట్లకుంట, పోరుమల్ల, భీమారం మండలంలోని దేశాయిపేట, గోవిందారం, కమ్మరిపేట, లింగంపేట, మన్నెగూడెం, మోత్కురావుపేట, ఒడ్యాడు, వెంకట్రావుపేట గ్రామాల్లో ఆయా గ్రామాల గ్రామైక్య సంఘాల అధ్యక్షురాళ్లతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో ఏపీఎం గట్ల అశోక్, సీసీలు, రైతులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## స్వామివారికి ప్రత్యేక పూజలు

వేములవాడ టౌన్, నవంబర్ 3: ఆరుద్ర నక్షత్రం సందర్భంగా శుక్రవారం వేములవాడ శ్రీపార్వతీ రాజరాజేశ్వరస్వామివారికి ఆలయ స్థానాచార్యులు అప్పాల భీమాశంకర్ ఆధ్వర్యంలో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు గోపన్నగారి చందు, కేశన్నగారి కృపాల్, మామిడిపెల్లి శరత్, విశ్రాంత అర్చకులు నందగిరి భాను తదితరులు ఉన్నారు.

## వేముల ప్రశాంత్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం

రుద్రంగి, నవంబర్ 3: రోడ్లు, భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి ప్రత్యేక కృషితోనే మానాలతో పాటు గిరిజన తండాల అభివృద్ధి జరిగిందని బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు దేగావత్ తిరుపతి పేర్కొన్నారు. శుక్రవారం బడి తండా గ్రామంలో మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి ప్రచార రథానిన ప్రారంభి ఆయన నాయకత్వంలో జరిగిన అభివృద్ధిని వివరిస్తూ సర్పంచులు, బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి గడపగడపకూ ప్రచారం నిర్వహించి మాట్లాడారు. ఉమ్మడి మానాల అభివృద్ధికి కృషి చేసిన మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డికి అండగా ఉండి రానున్న రోజుల్లో భారీ మెజార్టీతో గెలిపిస్తామని గిరిజనులు హామీ ఇచ్చారన్నారు. బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు నరేశ్‌నాయక్ సొంత ఖర్చులతో ప్రచార రథం ఏర్పాటు చేసి మద్దతు తెలుపడం అభినందనీయమని కొనియాడారు. కార్యక్రమంలో ప్యాక్స్ వైస్ చైర్మన్ అంబర్‌సింగ్, సర్పంచులు మంగీలాల్, రమణయ్య, మోహన్, బీఆర్‌ఎస్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు రాందాస్, నాయకులు నరేశ్‌నాయక్, భూమానాయక్, నరహరినాయక్, భూక్యా తిరుపతి, శర్మన్, రాజునాయక్, గుగులోత్ భూపతి, బానోత్ దూపా, బానోత్ వసంత్, తులసీరాం, దశరత్, మాలోత్ మంగీలాల్ పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం

మేడిపల్లి, నవంబర్ 3: భీమారం మండలం రాజలింగంపేట గ్రామానికి అమ్లెట్ గ్రామం రత్నాలపల్లెకు చెందిన ఒల్లెం ఐలేశ్ భార్య మంజుల ఇటీవల మృతిచెందింది. వారికి 4 ఏండ్ల కూతురు, 45 రోజుల కుమారుడు ఉన్నారు. వీరి ఆర్థిక ఇబ్బందులు తెలుసుకున్న రాజలింగంపేట, రత్నాపల్లె గల్ఫ్ సేవా సమితి సభ్యులు రూ.60 వేల ఆర్థికసాయాన్ని ఐలేశ్‌కు శుక్రవారం అందజేశారు. దాతలు ముందుకువచ్చి వారిని ఆదుకోవాలని కోరారు. ఆర్థిక సహాయం చేసిన రాజలింగంపేట, రత్నాపల్లె గల్ఫ్ సేవా సమితి సభ్యులను గ్రామస్తులు అభినందించారు.

## బీసీ సంఘం పట్టణాధ్యక్షుడిగా కమలాకర్

సిరిసిల్ల, నవంబర్ 3: బీసీ సంక్షేమ సంఘం సిరిసిల్ల పట్టణాధ్యక్షుడిగా తడక కమలాకర్‌ను నియమిస్తూ రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు శుక్రవారం నియామక ఉత్తర్వులు జారీ చేశారు. కమలాకర్ పది సంవత్సరాలుగా బీసీ సంక్షేమ సంఘంలో క్రియాశీలకంగా పనిచేసినందుకు ఆయన సేవలను గుర్తించి పట్టణాధ్యక్షుడిగా అవకాశం కల్పిస్తున్నట్లు నియామకపు ఉత్తర్వులో పేర్కొన్నారు.